సామాజిక, రాజకీయ, సినీ వారపత్రిక
చరిత్ర
నిన్న జరిగింది నేటి 'చరిత్ర' - నేడు జరిగేది రేపటి 'చరిత్ర'

TS-20-0147370

# మన మాట

ప్రతి పదం ప్రజల పక్షం

TELANAGANA సంపుటి 7 సంచిక 205

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

బుధవారం | 7 జనవరి | 2026 | పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA



# లీడర్



ఈ రోజుల్లో నాయకత్వం అంటే చాలామందికి గుర్తొచ్చేది.. పోస్టర్లు, ఫ్లెక్సీలు, వీడియోలు, సెల్ఫీలు, ప్రచారం. కానీ ప్రచారం లేకుండా ప్రజల జీవితాల్లో ముద్ర వేసే నాయకులు కూడా ఉంటారా?సాయం చేసి దాని గురించి మాట్లాడని వాళ్లు ఈ కాలంలో కనిపిస్తారా?చేసిన మేలును కూడా ఆ వెంటనే మర్చిపోయే మనస్తత్వం ఉన్న నేతలు ఇంకా ఉన్నారా? ఆ జాబితాలో ముందుండే పేరు నర్సారెడ్డి శ్రీనివాస రెడ్డి. నిశ్శబ్దంగా పనులు, సేవలు చేసుకుంటూ వెళ్లడమే ఆయన వ్యక్తిత్వం. బౌరంపేటలో ఎప్పుడూ చిరునవ్వుతో కనిపించే ఈ నాయకుడి ప్రత్యేకత ఏమిటంటే.. ఆయన చేసే పని గొప్పగా ప్రదర్శించాలన్న ఆలోచనగానీ, తపనగానీ ఉండదు.

ఎందుకంటే ఆయన దృష్టిలో సాయం అంటే గొప్పతనం కాదు, ఏదో జాలితో చేసే పని కాదు.. 'సాయం అనేది ఒక సామాజిక బాధ్యత'.



## సేవ అంటే ఓ కార్యక్రమం కాదు..
## సేవ అంటే ప్రచారం కోసం చేసేది, చెప్పుకునేది కాదు..
## సేవ అంటే నిరంతర బాధ్యతగా చూసే దృక్పథం...
## ఇదే నర్సారెడ్డి శ్రీనివాస రెడ్డి జీవన యానం



## ఎనీ టైమ్ సాయం :

'ఎనీ టైమ్ సాయం' - ఇది నినాదం కాదు, నర్సారెడ్డి శ్రీనివాస రెడ్డి జీవన విధానం. ఎవరైనా ఏదైనా సమస్యతో తన దగ్గరికి వస్తే 'చూద్దాం, రేపు మాట్లాడదాం' అనేది ఉండదు. సింపుల్గా.. 'ఎనీ టైమ్ సాయానికి రెడీ' అంటారు. చాలామంది చేసిన సాయాన్ని గుర్తు పెట్టుకుంటారు. కొంతమంది చిన్నపాటి సాయమైనా పదే పదే చెప్పుకుంటూ ఉంటారు. కానీ, శ్రీనివాస రెడ్డి మాత్రం సాయం చేసిన చేతికే ఆ విషయం గుర్తుండకూడదు అంటారు. అర్ధరాత్రి తలుపు తట్టినా, అర్థం కాని సమస్యతో వచ్చినా.. విని వట్టిచేత్తో పంపించే మనస్తత్వం ఆయనది కాదు. తనకు తోచిన సాయంచేసి పంపించడం ఆయన స్టైల్. అందుకే ఆయన దగ్గరికి వచ్చే వాళ్ల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. నర్సారెడ్డి శ్రీనివాస రెడ్డి చేసిన సేవలను గమనిస్తే ఒక విషయం స్పష్టంగా అర్థమవుతుంది. ఆయన సేవలు ఏదో ఒక రంగానికి మాత్రమే పరిమితం కావు. విద్య, మౌలిక వసతులు, ఆరోగ్యం, మత సామరస్యం, సామాజిక సంక్షేమం, సంక్షోభ కాల సహాయం ఇలా.. సేవలో నిరంతరత కనిపిస్తుంది. ఇది ఒక్కో సందర్భంలో చేసిన సాయం కాదు.. సంవత్సరాలుగా కొనసాగుతున్న ఒక సేవా యజ్ఞం. ప్రజాసేవ చేయాలంటే పదవే కావాల్సిన పని లేదు. అభివృద్ధి చేయాలంటే అధికారంలోనే ఉండాల్సిన అవసరం లేదు. ఈ మాటలకు సజీవ ఉదాహరణే శ్రీనివాస రెడ్డి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో.. ఆయన పేరు తెలియని వారు చాలా అరుదు. స్థానిక ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద గౌడ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుల ప్రోత్సాహంతో ఇప్పటికే ఓసారి కౌన్సిలర్గా బాధ్యతలు చేపట్టారు. వారి ఆశీస్సులను ఎప్పటికీ మర్చిపోనని వినయంగా చెబుతారు. అయితే, ఆశ్చర్యమేంటంటే.. కౌన్సిలర్ అయ్యాక.. ఆయన తన వార్డు వరకే పరిమితం కాలేదు. వార్డుల సరిహద్దులు చెరిపేసుకొని మరీ.. ఎప్పటిలాగే ప్రజాసేవ కొనసాగిస్తున్నారు.

# మౌలిక వసతులు శాశ్వత పరిష్కారాలు



తాను కౌన్సిలర్గా ఎన్నికయ్యాక బౌరంపేటలో ముందుగా తాగునీటి సరఫరాపై దృష్టి పెట్టారు శ్రీనివాస రెడ్డి. తర్వాత డ్రైనేజీ వ్యవస్థను సెట్ చేశారు. ఆ వెంటనే రోడ్ల పరిస్థితిని ఓ కొలిక్కి తెచ్చారు. బడుగు, బలహీన వర్గాలకు అవసరమైన కమ్యూనిటీ హాళ్లు, సదుపాయాలు ప్రభుత్వ పరంగా సాధించడమే కాదు, తన సొంత డబ్బులతో కూడా సామాజిక సేవ చేస్తున్నారు. అందుకే ఆయన పేరు ప్రజల నోట నిలిచిపోయింది. మౌలిక సదుపాయాల కల్పనలో ఆయన పాత్రను ఓసారి పరిశీలిద్దాం..16వ వార్డులో హనుమాన్ మందిరం దగ్గర రోడ్డు పనుల సమయంలో మంచినీటి పైప్లైన్ తెగిపోవడంతో 'తన స్వంత



ఖర్చులతో కొత్త పైప్లైన్ వేయించారు. ల్యాండ్మార్క్-2 కాలనీలో బిల్డర్ తప్పిదాల వల్ల వర్షాకాలంలో కాలనీ మునిగిపోతే కాలనీ వాసులకు మాట ఇచ్చి 1 కోటి రూపాయలు కౌన్సిల్ నిధులతో నాలా నిర్మాణం చేపట్టి శాశ్వత పరిష్కారం చూపించారు. ఇవి తక్షణ సాయాలు కాదు.. దీర్ఘకాల ప్రభావం ఉన్న నిర్ణయాలు.



## తెలంగాణ ఉద్యమం జీవితాంతం గర్వపడే అధ్యాయం :

'మన గడ్డను మనమే ఏలుకోవాలి' అన్న ఆలోచనతో ఉప్పొంగిన తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ పిలుపు మేరకుఅనేక ఉద్యమాల్లో ముందు నిలిచారు నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి. సకల జనుల సమ్మె, మిలియన్ మార్చ్, ధూం ధాం, వంటా-వార్పు.. ఇలా ప్రతి ఉద్యమంలోనూ చురుగ్గా పాల్గొన్నారు. ఆ రోజుల్లో తాను కూడా ఒక ఉద్యమ కలశంగా మారినందుకు జీవితాంతం గర్వపడతానంటారు నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి. తెలంగాణ రాష్ట్ర అవతరణ రోజు తన జీవితంలో అతి పెద్ద పండుగ అని కాలర్ ఎగరేసుకొని చెబుతారు.







## కష్టకాలం- కరోనా కాలంలో అందరికి అండగా ఆపద్బాంధవుడిగా







### నిత్యావసరాలకు రూ.15లక్షలు వ్యయం :

కరోనా మహమ్మారి పేదల జీవితాలను ఎలా చిదిమేసిందో అందరికీ తెలుసు. ఆ సమయంలో శ్రీనివాస రెడ్డి నిశ్చలంగా కూర్చోలేదు. తన డివిజన్లోనే కాదు, చుట్టుపక్కల బస్తీల్లో కూడా ఇంటింటికీ నిత్యావసర సరుకులు పంపించారు. కిరాణా, కూరగాయల వ్యాపారులకు, 'ఎవరు నా పేరు చెప్పినా సరే, వాళ్లకు సరుకులు ఇవ్వండి. బిల్లు నాకు పంపండి' అని కరోనా కష్టకాలంలో విశాల దృక్పథంతో వ్యవహరించిన త్యాగశీలి నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి. అలా తన పేరు చెప్పి ఎవరు సరుకులు తీసుకున్నారో, ఎంతవరకు తీసుకున్నారో కూడా వాకబు కూడా చేయకుండానే.. బిల్లులు ఎప్పటికప్పుడు చెల్లించారు. అలా.. కరోనా సేవల్లో కేవలం నిత్యావసర సరుకుల కోసమే శ్రీనివాసరెడ్డి రూ.15లక్షలు సొంత డబ్బులు ఖర్చు చేశారు. అంతేకాదు.. కరోనా బాధితులకు ఆసుపత్రుల్లో బెడ్స్ ఇప్పించడం, అవసరమైన వాళ్లకు రెమిడెసివర్ ఇంజెక్షన్లు తెప్పించడం వంటి పనులకోసం, తన పలుకుబడిని, మంచితనాన్ని మొత్తం ప్రజల కోసమే ఉపయోగించారు. ఇంకా సందర్భం వచ్చినప్పుడల్లా, అవసరార్థులు అడిగినప్పుడల్లా ఉపయోగిస్తూనే ఉన్నారు. పైగా.. ఎవరైనా వీటి గురించి ప్రస్తావిస్తే.. 'ఇందులో గొప్పతనం ఏమీ లేదు. మానవత్వం ఉన్నవాళ్లు చేయాల్సిందే నేను చేశాను, చేస్తున్నాను' అంటూ గర్వం లేకుండా బదులిస్తారు. అంతేకాదు.. వైద్య సేవలకు సంబంధించి ఆయన చేస్తున్న వితరణలు చూద్దాం... ఆరోగ్యం, సంక్షేమం, సంక్షోభ సేవల్లోనూ నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి ఘనాపాటి. కంటి వెలుగు కార్యక్రమాలను ఏర్పాటు చేయించి, క్షేత్రస్థాయిలో ప్రతి క్యాంపులోనూ ఆయన పాల్గొన్నారు. భౌరంపేటలో మెగా హెల్త్ క్యాంప్లను నిర్వహించేందుకు తరచూ కృషి చేస్తూనే ఉంటారు. గ్రామంలో రోడ్డు ప్రమాదాలకు గురైనవారిని, అనారోగ్యంతో బాధపడుతున్నవారిని పరామర్శించడమే కాకుండా.. వారికి 'ఆర్థిక సహాయం' కూడా చేయడం శ్రీనివాసరెడ్డి సహజ స్వభావం. కరోనా కష్టకాలంలో దాదాపు రూ.15 లక్షలు స్వంతంగా ఖర్చు చేసి అవసరమైన వాళ్లకు కూరగాయలు, బియ్యం, వంట సామాగ్రి పంపిణీ చేశారు. కోవిడ్ వ్యాక్సిన్ అందరికీ అందేలా అధికారులతో సమన్వయం చేసుకుంటూ కరోనా సేవలు అందించారు.









వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన శ్రీనివాస రెడ్డి.. దేశం ముందుకు వెళ్లాలంటే యువత చదవాలని చెబుతారు. చెప్పడమే కాదు.. ఆర్థిక ఇబ్బందులతో చదువు ఆగిపోతున్న పిల్లల గురించి ఆయన తపనపడతారు. పదో తరగతిలో టాప్ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు తన సొంత డబ్బులు ఖర్చుచేసి మరీ నగదు బహుమతులు ఇస్తారు.





# చదువు మీద నమ్మకం

# భావి పౌరులకు సాయం

అంతటితో ఆయన ఆగరు.. టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆసక్తి ఉన్నవారికి ఉచిత కంప్యూటర్ ట్రైనింగ్ ఇప్పిస్తారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉంటే గ్లాండ్ ఫార్మా యాజమాన్యంతో మాట్లాడి ముగ్గురు టీచర్లను నియమించేలా చొరవ తీసుకున్నారాయన. పిల్లలు చదవాలి.. అలాగే ఆడాలి కూడా అన్న నమ్మకంతో ఆయా స్కూళ్లలో క్రీడా సామాగ్రి కూడా ఉచితంగా అందిస్తూ ఉంటారు. వీటిలో మచ్చుకు కొన్ని చూద్దాం... ప్రతి సంవత్సరం ఘౌరంపేట ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదివి మొదటి మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పై చదువుల కోసం తన వంతు 'ఆర్థిక సహాయం' అందిస్తున్నారు. గురు పూజోత్సవం సందర్భంగా యేటా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానిస్తారు. తన స్నేహితులతో స్వతహాగా మాట్లాడి ప్రభుత్వ పాఠశాలలో 'కంప్యూటర్ ల్యాబ్' ఏర్పాటు చేయించారు. ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా సింగిల్ పేరెంట్ విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్లు పంపిణీ చేస్తుంటారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య

**ప్రతీ సంవత్సరం ఘౌరంపేట్ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 10వ తరగతి విద్యార్థులకు మొదటి 3 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పై చదువులకై తన వంతు ఆర్థిక సహాయం**





## రూ.లక్షతో బోరు - దాహం తీర్చుకుంటున్న 400 కుటుంబాలు :

డబుల్ బెడ్రూమ్ కాలనీలో 300 నుంచి 400 కుటుంబాలు నీటి ఎద్దడితో బాధపడుతుంటే శ్రీనివాస రెడ్డి స్వంతంగా లక్ష రూపాయలు ఖర్చు చేసి బోరు వేయించారు. ఫుల్ వాటర్ రావడంతో మున్సిపాలిటీ కూడా స్పందించి మరిన్ని ఏర్పాట్లు చేసింది. ఒక మనిషి నిర్ణయం వందల కుటుంబాల్లో వెలుగు నింపింది. ప్రభుత్వ యంత్రాంగాన్నే కదిలించింది.





పెరిగి సిబ్బంది లేక ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్న సమయం లో గ్లాండ్ ఫార్మా కంపెనీతో మాట్లాడి 'ముగ్గురు సిబ్బంది నియామకా నికి కృషి' చేశారు. విద్యార్థుల సంఖ్య పెరిగి ఇబ్బందులు పడుతున్న సందర్భంలో 'నూతన ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి స్థలం కేటాయిం చాలంటూ' గ్రామ నాయకులతో కలిసి ఊౌఇ, ఊౌఅలకు వినతిపత్రం అందజేశారు. ఈ సమస్య పరిష్కార మయ్యేదాకాప్రజా ప్రతినిధుల వెంట పడటంతో ప్రభుత్వం స్థలం కేటాయించడంతో పాటు ప్రభుత్వం, ప్రైవేటు రంగం కూడా సదుపాయాలు కల్పించేందుకు ముందుకు వచ్చాయి. ఈ సేవలన్నీ చూస్తే ఇది దాతృ త్వం కాదు.. విద్యే అభివృద్ధికి మూలమన్న స్పష్టమైన నమ్మకం శ్రీనివాసరెడ్డిలో కనిపిస్తుంది.

## పెళ్లి.. ఇల్లు.. చివరికి చావు అయినా సాయం :

పేద కుటుంబాల్లో పిల్లల పెళ్లి అంటే ఒక పెద్ద భారం అనేది అందరికీ తెలిసిందే. అలాంటి సమయంలో 'అన్నా, ఇంట్లో పెళ్లి ఉంది' అన్న మాట వింటే చాలు.. ఖర్చు ఎంతవుతోందని అడిగిమరీ తనకు తోచిన సాయం చేసి పంపిస్తారు శ్రీనివాసరెడ్డి. సాయం చేసి వదిలిపెట్టరు.. పెళ్లికి స్వయంగా వెళ్లి తన బిడ్డ పెళ్లిలా ఫీలయి ఆశీర్వచనాలు అందిస్తారు. ఇక, ఇల్లు కట్టుకుంటున్నామంటే డబ్బుతోనే కాదు, మెటీరియల్ రూపంలోనూ సహాయం చేస్తారాయన. ఇవన్నీ నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి రోజువారీ జీవితంలో ఒక భాగం. అంతేకాదు.. తన డివిజన్లో గానీ, పరిసర ప్రాంతాల్లో గానీ, ఎవరైనా చనిపోతే.. శ్రీనివాసరెడ్డి నేనున్నానంటూ అండగా నిలబడతారు. నిరుపేదలు ఎవరైనా చనిపోతే.. అంత్యక్రియలు సజావుగా సాగేలా వాళ్ల చావు ఖర్చులు అందజేస్తారు. వస్తువుల రూపంలో కూడా సాయం చేస్తారు.







## సామాజిక సంఘాలు - కమ్యూనిటీ భవనాలు :

సమాజంలో ప్రతి వర్గానికీ గౌరవం దక్కాలని శ్రీనివాసరెడ్డి పరితపిస్తూంటారు. ప్రతి సామాజిక వర్గానికి తమకంటూ ప్రత్యేకంగా స్థలం ఉండాలని, కమ్యూనిటీ భవనాలతో చిన్న చిన్న అవసరాలు తీర్చుకుంటారన్న ఆలోచన ఆయన సేవల్లో కనిపిస్తుంది. అలాంటి కొన్ని సామాజిక భవనాలను శ్రీనివాసరెడ్డి నిర్మింపజేశారు. దీనికోసం ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరిగి అవసరమైన భవనాలు మంజూరు చేయించడంతో పాటు.. తన నిధులను.. అలాగే, తన సొంత డబ్బులను కూడా వీటికోసం ఖర్చు చేశారు. ఘౌరంపేటలో చాకలి సంఘం ఏర్పాటుకు, వారి వృత్తి పరమైన అవసరాలకు స్థల పరిశీలన చేసి భవన నిర్మాణం ఏర్పాటు చేయించారు. ఎస్సీ వర్గానికి భవనం లేక ఇబ్బందులు పడుతుంటే తన కౌన్సిలర్ నిధులను ప్రత్యేకంగా మంజూరు చేయించి ఎస్సీ సామాజిక వర్గానికి ప్రత్యేకంగా భవనం నిర్మాణం అయ్యేలా చొరవ చూపారు. ఘౌరంపేటలో అతిపెద్ద ముదిరాజ్ సంఘం ఫంక్షన్ హాల్ నిర్మాణానికి సంఘం సభ్యులను అందరినీ ఏకం చేసి, స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను ఒప్పించి వారి నిధులను మంజూరు చేయించి.. వాటికి తోడు.. తన కౌన్సిల్ నిధులతో కూడా ముదిరాజ్ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి సహకారం అందించారు. ముదిరాజ్ సంఘం సభ్యుల సాధికారత కోసం వాళ్లకు చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయించి ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే, నాయీ బ్రాహ్మణ సంఘం సమస్యలను స్థానిక ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లి.. వాళ్ల సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపించారు. అంటే.. ఈ కార్యక్రమాలు వర్గ రాజకీయాల కోసమో, కుల రాజకీయాల కోసమో కాదు.. 'సమానత్వాన్ని ఆచరణలో చూపిన శ్రీనివాస రెడ్డి విధానం'.







# మత సామరస్యం





# అందరికీ సమాన గౌరవం





నర్సారెడ్డి శ్రీనివాస రెడ్డి సేవల్లో మతపరమైన సమతుల్యత స్పష్టంగా కనిపిస్తుంది. వాటిలో మచ్చుకు కొన్ని చూద్దాం. భౌరంపేటలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం (బౌరమ్మగుడి), శ్రీ వీరాంజనేయ హనుమాన్ మందిరంలో సుమారు రూ.7.5 లక్షల స్వంత ఖర్చుతో ధ్వజ స్తంభం ఏర్పాటు చేయించారు. అయ్యప్పస్వామి దేవాలయంలో ప్రహరీ, సీసీ రోడ్డు నిర్మాణంతో పాటు.. అన్నదాన సత్రం షెడ్డుకు భూమి పూజ చేయించారు. అలాగే, స్వామివారి పల్లకీ సేవలో పాల్గొంటారు. శ్రీరామ నవమి రోజున శ్రీ సీతారాముల కల్యాణ



వేడుకల్లో క్రమం తప్పకుండా పాల్గొంటారు. దుర్గాదేవి బోనాల పండుగలో, అలాగే బోనాల బండి కార్యక్రమంలో కూడా ప్రతీ సంవత్సరం తన వంతు సహాయం అందిస్తూ వేడుకల్లో పాల్గొంటారు. బౌరమ్మగుడి ఆలయ ఖాళీ స్థలంలో రాములవారి కల్యాణం కోసం నూతన షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయించారు. యాదాద్రి నర్సింహ స్వామి ఆలయంలో శతకోటి కుంకుమార్చనకు విరాళం అందజేశారు. దుండిగల్ పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి తన వంతు విరాళం ఇచ్చారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం మైనారిటీ కుటుంబాలకు ప్రతి సంవత్సరం రంజాన్ తోఫాలు పంపిణీ చేస్తారు. ఈద్గా స్థలంలో చెట్లు, అడ్డంకులు తొలగించి తన స్వంత ఖర్చుతో శుభ్రపరిచే పనులు చేయిస్తారు.ఇవన్నీ, సామరస్యాన్ని జీవన విలువగా మార్చిన నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి ఉదాహరణలు.



ఇవి మాత్రమే కాదు..

- పోలీస్ శాఖ నిర్వహించిన ఫ్రెండ్లీ పోలీస్ మెగా క్రికెట్ టోర్నీకి తనవంతు సహకారం అందించారు. పర్వతారోహకుడు తులసిరెడ్డిని సన్మానించారు. గ్రీన్ ఛాలెంజ్లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాలు ఎన్నో చేపట్టారు. పట్టణ ప్రగతి కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్తో కలిసి పలు ప్రాంతాల్లో మొక్కలు నాటించారు. తానూ ఆయా కార్యక్రమాల్లో పాల్గొని మొక్కలు నాటారు.ఇక, ప్రజలకు అవసరమైన పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగడంలో శ్రీనివాస రెడ్డికి అలసట అనేదే ఉండదు. అవసరమైతే ఉన్నతాధికారుల దాకా వెళ్లి ఒత్తిడి తెచ్చి అయినా ప్రజలకు కావాల్సింది సాధిస్తారు. ఆ ధైర్యంలో అహంకారం అనేది ఎంతమాత్రం కనిపించదు. ప్రజల పట్ల తాను ఫీల్ అయ్యే బాధ్యత మాత్రమే కనిపిస్తుంది.





## రాజకీయ నిబద్ధత - పార్టీ పట్ల విధేయత

నర్సారెడ్డి శ్రీనివాస రెడ్డి.. పార్టీ అంటే విధేయతలో ఆయనకు ఆయనే సాటి. పార్టీ ఆదేశిస్తే చాలు.. ఏదైనా చేస్తారు. ఎక్కడికైనా వెళ్తారు. ఏ కార్యక్రమం అయినా నిర్వహిస్తారు. అలా.. పార్టీ కోసం ఆయన చేస్తున్న సేవలు చూద్దాం. ఆఖ్ఖి పార్టీ పిలుపునిచ్చిన అన్ని ధర్నాలు, ప్రచార కార్యక్రమాల్లో శ్రీనివాసరెడ్డి తప్పనిసరిగా పాల్గొంటారు. అసెంబ్లీ ఎన్నికల సమ



యంలో తమపార్టీ ఎమ్మెల్యే గెలుపుకోసం ప్రచారంలో చురుకైన పాత్ర పోషిస్తారు. జెండా పండు గలు, పార్టీ కార్యక్రమాల్లో నిరంతర భాగస్వామ్యం ఉండేలా చూసుకుంటారు. ఎల్లప్పుడూ నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు అత్యంత ఆత్మీయుడిగా కొనసాగుతున్నారు. కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఎజీజ్జ ్ఛ ఖిరుుజీజ్ఠా కార్య క్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు కానుకలు అందించారు. ఎప్పుడూ ఆఖ్ఖి తోనే - ఎల్లప్పుడూ గులాబీ కండువానే' అనే



స్పష్టమైన రాజకీయ స్థిరత్వం ఆయనది.ఈ సామాజిక సేవా కార్యక్రమాల తీరు చూస్తే.. నర్సారెడ్డి శ్రీనివాస రెడ్డి గురించి ఒక విషయం అర్థమవుతుంది. ఆయన... సమస్యను గమనిస్తాడు, బాధ్యతగా స్వీకరిస్తాడు, పరిష్కారం దొరికే దాకా వదిలిపెట్టడు. అందుకే.. ఆయన సేవలు ఫోటోల్లో మాత్రమే కాదు, ప్రజల జీవితాల్లోనూ కనిపిస్తాయి. అందుకే ఆయన వ్యక్తిత్వం 'పదవితో తయారైన నాయకత్వం కాదు. ప్రజలతో ముడిపడిన నమ్మకం'. చాలామంది ఎదిగాక మారిపోతారు. కొంతమంది ఎదిగినట్టు నటిస్తారు. కానీ శ్రీనివాస రెడ్డి మాత్రం ఎంత ఎదిగినా ఒదిగే ఉంటారు. తన గురించి ఎక్కువగా ఆలోచించరు. అది ఆరోగ్యానికి మంచిది కాదు అంటూ తేలిగ్గా తీసుకుంటారు. ఈ సింప్లిసిటీనే ఆయన అసలైన బలం.



## ఓట్లు అడగడం కాదు.. నమ్మకం సంపాదించడం

రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బౌరంపేట నుంచి పోటీ చేయబోతున్న నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి తమ పార్టీ అధిష్టానం ఆదేశాన్ని శిరసా వహిస్తానంటారు. మరి.. ఓట్లు ఎలా అడుగుతారు? అంటే 'ఓట్లు అడగడం కోసం నేను ఎప్పుడూ పని చేయలేదు' అని వినయంగా చెబుతారు. 'ప్రజలనే నా కుటుంబంగా భావిస్తున్నా, నేను చేసిన పనులు నచ్చితే వాళ్లే తగిన తీర్పు ఇస్తారు.' అని నమ్మకంగా చెబుతారు. సాయం అనేది ఒక కార్యక్రమం కాదు.. ఒక నిరంతర బాధ్యత. అభివృద్ధి అనేది ఒక ప్రాజెక్ట్ కాదు.. ప్రయాణం.ఈ రెండింటికీ బ్రేకులు ఉండవు. ఫుల్స్టాప్లు ఉండవు. అందుకే.. జనం ఆయనను మర్చిపోరు. సమయం వచ్చినప్పుడు గుర్తు పెట్టుకుంటారు.



అనిల్ కుమార్ కుంట....
సందేశ్ మీడియా...
93933 44405